శరవేగంగా ఎయిర్‌పోర్టు ఫ్లై ఓవర్ నిర్మాణం



ఎయిర్‌పోర్ట్ కొత్త రోడ్డు వద్ద నిర్మిస్తున్న ఫ్లై ఓవర్



ఫ్లై ఓవర్ పక్కన నిర్మించిన సీసీ డ్రైయిన్

విమానాశ్రయం(గన్నవరం): విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం(గన్నవరం) వద్ద జాతీయ రహదారి16పై ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా సుమారు రూ. 24కోట్లతో 1,400 మీటర్ల పొడవునా దీని నిర్మాణం చేపట్టింది. ఈ ప్రాజెక్ట్ పనులు దక్కించుకున్న కాంట్రాక్ట్ సంస్థ గతేడాది అక్టోబర్‌లో ఈ పనులను ప్రారంభించింది. ఇప్పటికే జాతీయ రహదారికి ఇరువైపులా డ్రైయినేజీ నిర్మాణ పనులను పూర్తి చేసింది. నిర్మాణానికి అడ్డంకులు లేకుండా రెండు వైపులా సర్వీస్ రోడ్లకు కూడా ఏర్పాటు చేస్తున్నారు.

ఎయిర్‌పోర్ట్ నూతన ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ కోసం కొత్తగా నిర్మిస్తున్న ప్రధాన రహదారిని కలుపుతూ అండర్ పాస్ నిర్మిస్తున్నారు. అండర్ పాస్ వంతెనను అనుసంధానిస్తూ రెండు వైపులా నాలుగు లైన్ల వంతెన నిర్మాణం చేస్తున్నారు. మరో ఆరు నెలలో ఫ్లై ఓవర్ నిర్మాణం పూర్తిచేసి జాతికి అంకితం చేసే దిశగా ఎన్‌హెచ్ఏఐ, కాంట్రాక్ట్ సంస్థ సమన్వయంతో ముందుకు వెళ్తున్నాయి.

ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం..

విమానాశ్రయం నుంచి కేసరపల్లి వరకు జాతీయ రహదారిపై తరచూ చోటు చేసుకుంటున్న రోడ్డు, ప్రమాదాలు, ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు ఎన్‌హెచ్ఏఐ ఫ్లై ఓవర్ నిర్మాణం చేపట్టింది. కేసరపల్లి ఎన్‌హెచ్ బైపాస్ దగ్గర నుంచి ఎయిర్‌పోర్ట్ మెయిన్‌గేట్ వరకు ఫ్లై ఓవర్ నిర్మిస్తున్నారు. ఈ వంతెన నిర్మాణం పూర్తయితే చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారిపై ప్రయాణించే వాహనాలు ఫ్లై ఓవర్‌పై రాకపోకలు సాగించనున్నాయి. ఎయిర్‌పోర్ట్‌లోకి వెళ్లే వాహనాలు ఫ్లై ఓవర్ కింద నుంచి సర్వీస్ రోడ్లపై ప్రయాణం చేయనున్నాయి. దీనివల్ల ట్రాఫిక్ సమస్యలకు, రోడ్డు ప్రమాదాలను పూర్తిగా నియంత్రించవచ్చని ఎన్‌హెచ్ఏఐ అధికారులు పేర్కొంటున్నారు. అంతేకాకుండా వీవీఐపీల రాకపోకల సమయంలో ఎయిర్‌పోర్ట్ వద్ద ట్రాఫిక్ క్రమబద్ధీకరణ సులభతరమవుతుందని వివరిస్తున్నారు.

వైభవంగా ఆది శంకరాచార్యుల జయంతి



నగరోత్సవంలో పాల్గొన్న దుర్గగుడి చైర్మన్ కర్నాటి, ఈవో భ్రమరాంబ, ఆలయ సిబ్బంది

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): జగద్గురు ఆదిశంకరాచార్యుల జయంతి ఉత్సవాలు మంగళవారం ఇంద్రకీలాద్రిపై వైభవంగా నిర్వహించారు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని లక్ష్మీగణపతి విగ్రహం వద్ద ఆదిశంకరాచార్యుల విగ్రహానికి పంచామృత అభిషేకాలు శంకర పూజ, యతివందనం నిర్వహించారు. చింతపల్లి ఆంజనేయ ఘనాపాటి, పురాణ పండిట్ చింతలపాటి వెంకటేశ్వర శర్మలు జగద్గురు ఆదిశంకరాచార్యుల వైశిష్ట్యం గురించి భక్తులకు వివరించారు. ఆలయ స్థానాచార్య విష్ణుభట్ల శివప్రసాద్‌శర్మ, ఆలయ అర్చకులు యజ్ఞనారాయణశర్మ, ఇతర అర్చకులు, వేద పండితులు కార్యక్రమాలను జరిపించారు. పూజా కార్యక్రమాలలో ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు దంపతులు, ఈవో భ్రమరాంబ పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

ఉత్సవాలలో పాల్గొన్న చిన్న కంచి పీఠాధిపతి

జగద్గురు ఆదిశంకరాచార్యుల జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని నున్నలోని చిన్న కంచి ఆశ్రమం పీఠాధిపతి సదా శివానంద సరస్వతి స్వామిజీ ఇంద్రకీలాద్రికి విచ్చేశారు. స్వామిజీ యతీశ్వర పూజ నిర్వహించిన అనంతరం భక్తులను అనుగ్రహ భాషణం చేశారు. అనంతరం సదాశివానంద సరస్వతి స్వామిజీ వారు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు వేద స్వస్తి పలకగా, ఆలయ ఈవో భ్రమరాంబ, పాలక మండలి సభ్యులు స్వామిజీకి అమ్మవారి ప్రసాదాలను అందజేశారు.

కనుల పండువగా నగరోత్సవ సేవ

జగద్గురు ఆదిశంకరాచార్యుల జయంతిని పురస్కరించుకొని మంగళవారం సాయంత్రం నగరోత్సవ సేవ నిర్వహించారు. ప్రత్యేక వాహనంపై జగద్గురు ఆదిశంకరాచార్యుల విగ్రహానికి ఆలయ అర్చకులు పూజా కార్యక్రమాలను నిర్వహించిన అనంతరం నగరోత్సవాన్ని ప్రారంభించారు. మహా మండపం నుంచి ప్రారంభమైన నగరోత్సవం కనకదుర్గనగర్, రథం సెంటర్, బ్రాహ్మణ వీధి, కోమల విలాస్, సామారంగం చౌక్, రథం సెంటర్ మీదుగా తిరిగి ఆలయానికి చేరుకుంది.

ఇంజినీరింగ్ విద్యార్థిని ఆత్మహత్య

గుడివాడరూరల్: బీటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన సోమవారం రాత్రి గుడివాడలో చోటు చేసుకుంది. వన్‌టౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుడివాడ పట్టణంలోని శ్రీరామపురానికి చెందిన బ్రహ్మకుమారీస్ వీధిలోని బండారి నాగేశ్వరరావు కుమార్తె లిఖిత నవ్య(22) విజయవాడలోని ఓ ప్రైవేట్ కళాశాలలో బీటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. మొదటి సంవత్సరం పరీక్షల్లో ఉత్తీర్ణురాలు కాలేక సప్లిమెంటరీ పరీక్ష రాసింది. నిత్యం బస్సులో రాకపోకలు సాగిస్తుందని, బస్సు ఫీజు చెల్లించలేదని గత నాలుగురోజులుగా నవ్య ఇంటి వద్దనే ఉంటోంది. తండ్రి పట్టణంలో ఓ హోటల్‌లో, తల్లి, చెల్లి వేర్వేరు చోట్ల పని చేస్తుంటారన్నారు. సోమ వారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు చీరతో ఉరేసుకుంది. కొద్దిసేపటికే ఇంటికి వచ్చిన కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను ఓ ప్రైవేట్‌ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. నవ్య మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గుడివాడ ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతదేహానికి మంగళవారం పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతురాలి తండ్రి నాగేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మే రకు వన్‌టౌన్ పోలీసు లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వెండి వస్తువులు చోరీ.. కేసు నమోదు

కృష్ణలంక(విజయవాడతూర్పు): తాళం వేసిన ఇంట్లోని దేవుని మందిరంలో ఉన్న వెండి వస్తువులు చోరీకి గురైన ఘటనపై కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు బృందావన్ కాలనీలో నివాసం ఉంటున్న చింతపర్తి ఇందుశేఖరవర్మ ఓప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. అతను ఉంటున్న ఇంటికి సమీపంలోనే తనకు మరో ఇల్లు ఉంది. అక్కడ ఎవరూ నివాసం ఉండడం లేదు. అప్పుడప్పుడు వెళ్లి ఇంటిని చూసుకొని తాళం వేసి వస్తుంటాడు. ఈ క్రమంలో సోమవారం ఉదయం వెళ్లి చూడగా ఇంటి తాళం పగులగొట్టి ఉంది. లోపలకు వెళ్లి పరిశీలించి చూస్తే.. దేవుని మందిరలో ఉన్న వెండి వస్తువులు మాయమైనట్లు గుర్తించారు. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు తాళం పగలగొట్టి దొంగతానానికి పాల్పడ్డారని, సుమారు 6 కేజీల బరువున్న 14 రకాల వెండి వస్తువులు మాయమైనట్లు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుని ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

यूनियन बैंक | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అసెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ.
4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఏపీ - 520001. E-mail: arb.vijayawada@unionbankofindia.bank

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం పూర్వపు ఆంధ్రాబ్యాంక్ / కార్పొరేషన్ బ్యాంక్ ఇప్పుడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇప్పుడు ఈ ఖాతాలు అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ కు బదిలాయించబడినవి. అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం నందలి రూలు 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు నోటీసు ఇవ్వబడుచున్నది. [illegible] దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి, స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధముగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో, అది, ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదిన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలకు మరియు హామీదారుల నుండి రావలసిన బకాయి మొత్తము కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచ్, విజయవాడ వారిచే ఇ-వేలం అమ్మకం ద్వారా ది. 11-05-2023న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. బిడ్లు సమర్పించుటకు ఆఖరుతేది, రిజర్వు ధర, ధరావత్తు మొత్తము ఈ క్రింది విధముగా ఉన్నవి.

1) ఋణగ్రహీతలు / కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : 1) మెస్సర్స్ స్నేహ ఆగ్రో ఇండస్ట్రీస్, ప్రొ॥ దుగ్గింపూడి మల్లిఖార్జునరెడ్డి, తండ్రి : శివ రామిరెడ్డి, డి.నెం. 11-10, వెల్లావారిపాలెం, అంకిరెడ్డిపాలెం శివారం, గుంటూరు జిల్లా. 2) శ్రీ దుగ్గింపూడి మల్లిఖార్జునరెడ్డి, తండ్రి : శివ రామిరెడ్డి, డి.నెం. 11-10, వెల్లావారిపాలెం, అంకిరెడ్డిపాలెం శివారం, గుంటూరు జిల్లా. 3) శ్రీ శిరసాని వీర రాఘవయ్య, తండ్రి : రఘురామయ్య, డి.నెం. 10-78, వెల్లావారిపాలెం గ్రామం, అంకిరెడ్డిపాలెం శివారం, గుంటూరు జిల్లా.

బకాయి మొత్తం : ది. 31-10-2017 నాటికి రూ. 51,22,071/- (అక్షరాలా యాభై ఒక్క లక్ష ఇరవై రెండు వేల డెబ్బై ఒక్క రూపాయి మాత్రమే) కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.

ఆస్తి వివరములు : ఆస్తి నెం. 1 : శ్రీ దుగ్గింపూడి మల్లిఖార్జునరెడ్డి గారి పేరిట గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ డిస్ట్రిక్ట్, పొత్తూరు గ్రామం, డి.నెం. 509/2 వద్ద ప్లాట్ నెంబర్లు 26, 27, 28 కి చెందిన 450 చ॥గ॥లు (మొత్తం ఎకరా 3.07 సెంట్లలోని) విస్తీర్ణంలోని ఖాళీ నివాస స్థలము. హద్దులు : తూర్పు : 30 అ॥ వెడల్పు రోడ్డు, దక్షిణం : ప్లాట్ నెం. 29 కి చెందిన ఆస్తి, పడమర : ప్లాట్ నెం. 15, 16, 17కి చెందిన స్థలము, ఉత్తరం : ప్లాట్ నెం. 25కి చెందిన స్థలము. (సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 8934/2015, తేది : 29-10-2015)

రిజర్వు ధర : రూ. 13,50,000/- | ధరావత్తు : రూ. 1,35,000/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

[illegible]

రిజర్వు ధర : రూ. 13,50,000/- | ధరావత్తు : రూ. 1,35,000/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

2) [illegible]

రిజర్వు ధర : రూ. 31,68,800/- | ధరావత్తు : రూ. 3,16,880/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

3) [illegible]

రిజర్వు ధర : రూ. 5,57,03,000/- | ధరావత్తు : రూ. 55,70,300/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ. 50,000/-

4) [illegible]

రిజర్వు ధర : రూ. 4,20,03,000/- | ధరావత్తు : రూ. 42,00,300/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

[illegible]

రిజర్వు ధర : రూ. 5,76,30,000/- | ధరావత్తు : రూ. 57,63,300/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

5) [illegible]

రిజర్వు ధర : రూ. 84,60,000/- | ధరావత్తు : రూ. 8,46,000/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

[illegible]

రిజర్వు ధర : రూ. 13,20,000/- | ధరావత్తు : రూ. 1,32,000/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

6) [illegible]

రిజర్వు ధర : రూ. 68,64,300/- | ధరావత్తు : రూ. 6,86,430/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ. 1,00,000/-

[illegible]

రిజర్వు ధర : రూ. 27,68,400/- | ధరావత్తు : రూ. 2,76,840/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ. 1,00,000/-

7) [illegible]

రిజర్వు ధర : రూ. 21,00,000/- | ధరావత్తు : రూ. 2,10,000/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ. 1,00,000/-

8) [illegible]

రిజర్వు ధర : రూ. 37,82,000/- | ధరావత్తు : రూ. 3,78,200/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ. 1,00,000/-

9) [illegible]

ఆస్తి వివరములు : ఆస్తుల యొక్క వివరములు: ఆస్తి నెం-1: గుంటూరు జిల్లా, అభిరామ్ టియంసి యూనిట్ దగ్గర, వట్టిచెరుకూరు మండలం, కొర్నెపాడు గ్రామము, డి.నెం. 268/బిఎ నందు శ్రీ మామిళ్ళపల్లి సాంబశివరావు పేరునగల 5082 చ॥గ॥ల విస్తీర్ణము గల ఖాళీస్థలమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: తూర్పు: మన్నవ నరసింహారావుకు చెందిన స్థలము, దక్షిణం: వాగు, పడమర: చిగురుపాటి సాంబశివరావుకు చెందిన స్థలము, ఉత్తరం: రోడ్డు. కోఆర్డినేట్స్ ఆఫ్ ది ప్రాపర్టీ: 16.247425576, 80.38970850

రిజర్వు ధర : రూ. 78,75,000/- | ధరావత్తు : రూ. 7,87,500/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ. 20,000/-

ఆస్తి నెం-2: గుంటూరు జిల్లా, అభిరామ్ టీయంసి యూనిట్ దగ్గర, వట్టిచెరుకూరు మండలం, కొర్నెపాడు గ్రామము, డి.నెం. 295/డి నందు శ్రీ మామిళ్ళపల్లి సాంబశివరావు పేరునగల 12390.40 చ॥గ॥ విస్తీర్ణము గల ఖాళీస్థలమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: తూర్పు: ఉప్పుటూరి సాంబశివరావుకు చెందిన స్థలము, దక్షిణం: పొనకల శ్యామలాలకు చెందిన స్థలము, పడమర: మన్నవ రేణుకాదేవికి చెందిన స్థలము, ఉత్తరం: గోరిజవోలు రమాదేవికి చెందిన స్థలము. కోఆర్డినేట్స్ ఆఫ్ ది ప్రాపర్టీ: 16.247652, 80.394577

రిజర్వు ధర : రూ. 1,06,00,000/- | ధరావత్తు : రూ. 10,60,000/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ. 20,000/-

ఆస్తి నెం-3: గుంటూరు, కాటోమే న్యూ గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ లిమిట్స్ క్రింద, ఏటుకూరు గ్రామము, లావణ్య కోల్డ్ స్టోరేజ్ దగ్గర శ్రీమతి మామిళ్ళపల్లి విజయకుమారి (పార్టనర్), భర్త: యమ్. సాంబశివరావు పేరునగల 971.83 చ॥గ॥ల విస్తీర్ణము గల ఖాళీ రెసిడెన్షియల్ అర్బన్ స్థలమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: తూర్పు: ప్లాట్ నెం.6 యొక్క స్థలము, దక్షిణం: 36 అ॥ వెడల్పుగల రోడ్డు, పడమర: మన్నవ పద్మజ యొక్క ప్లాట్ నెం.2 స్థలము, ఉత్తరం: కారంమిల్ గోడ. కోఆర్డినేట్స్ ఆఫ్ ది ప్రాపర్టీ: 16.271165, 80.422284.

రిజర్వు ధర : రూ. 77,74,000/- | ధరావత్తు : రూ. 7,77,400/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ. 20,000/-

10) ఋణగ్రహీతలు / కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : 1) మెస్సర్స్ లక్ష్మీ కాటన్ ట్రేడర్స్, డి.నెం. 5-78-30/6, బాలాజీ ఎస్టేట్స్, ప్లాట్ నెం.సి-2, 3/3, అశోక్ నగర్, గుంటూరు-522002. 2) శ్రీ జమిలి తిరుమల్లేశ్వరరావు, తండ్రి: వెంకటేశ్వర్లు, ఆర్/ఓ. డోర్ నెం. 5-69-113/1, ఫ్లాట్ నెం. 302, స్వాతి రెసిడెన్సీ, 6/20, బ్రాడీపేట, గుంటూరు. 3) శ్రీమతి జమిలి వెంకట భ్రమరాంబదేవి, భర్త: తిరుమల్లేశ్వరరావు, డోర్ నెం.5-69-113/1, ఫ్లాట్ నెం.302, స్వాతి రెసిడెన్సీ, 6/20, బ్రాడీపేట, గుంటూరు.

బకాయి మొత్తం : ది. 07-04- 2022 తేదీనాటికి చెల్లించవలసిన బకాయి రూ. 2,17,79,870/- (అక్షరాల రెండు కోట్ల పదిహేడు లక్షల డెబ్బైతొమ్మిది వేల ఎనిమిది వందల డెబ్బై రూపాయలు మాత్రమే) + కాంట్రాక్టెడ్ రేటు ప్రకారము తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు వ్యయాలు మరియు ఛార్జీలు.

[illegible]

రిజర్వు ధర : రూ. 2,36,06,000/- | ధరావత్తు : రూ. 23,60,600/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

[illegible]

రిజర్వు ధర : రూ. 1,31,94,000/- | ధరావత్తు : రూ. 13,19,400/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

11) [illegible]

రిజర్వు ధర : రూ. 70,87,000/- | ధరావత్తు : రూ. 7,08,700/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

12) [illegible]

రిజర్వు ధర : రూ. 40,40,000/- | ధరావత్తు : రూ. 4,04,000/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

13) [illegible]

రిజర్వు ధర : రూ. 59,72,000/- | ధరావత్తు : రూ. 5,97,200/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

[illegible]

రిజర్వు ధర : రూ. 39,91,000/- | ధరావత్తు : రూ. 3,99,100/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

[illegible]

రిజర్వు ధర : రూ. 87,48,000/- | ధరావత్తు : రూ. 8,74,800/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

[illegible]

రిజర్వు ధర : రూ. 45,98,000/- | ధరావత్తు : రూ. 4,59,800/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

[illegible]

రిజర్వు ధర : రూ. 27,20,000/- | ధరావత్తు : రూ. 2,72,000/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

[illegible]

రిజర్వు ధర : రూ. 41,40,000/- | ధరావత్తు : రూ. 4,14,000/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

[illegible]

రిజర్వు ధర : రూ. 18,61,000/- | ధరావత్తు : రూ. 1,86,100/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

14) [illegible] వేల ఎనిమిది రూపాయల ఇరవై ఐదు పైసలు మాత్రమే) మరియు కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.

ఆస్తి వివరములు : ఆస్తి నెం. 1 : గుంటూరు, కొత్త కాలనీ దగ్గర, కొత్త గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, శ్రీ కామాక్షి నగర్ ఏరియా, రీ సర్వే.నెం. 228/ఇ, అంకిరెడ్డిపాలెం గ్రామ డి.నెం. 228 వద్ద 193.61 చ॥గ॥ల విస్తీర్ణం గల ఖాళీ ఇంటి స్థలం యావత్తు ఆస్తి శ్రీ ఉప్పు సత్యనారాయణ & శ్రీ లక్ష్మయ్య గారి కుమారుడు ఉప్పు శంకరరావు గారి పేరున ఉన్నది. ఆస్తి హద్దులు: తూర్పు : వెలివెల్లి నాగేశ్వరరావు గారికి చెందిన ఆస్తి, దక్షిణం : మున్సిపల్ రోడ్, పడమర : లక్కాకుల తోమసయ్య గారికి చెందిన ఆస్తి ఉత్తరం : శ్రీ తన్నీరు సత్యనారాయణ గారికి చెందిన ఆస్తి.

రిజర్వు ధర : రూ. 18,30,000/- | ధరావత్తు : రూ. 1,83,000/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

ఆస్తినెం. 2: గుంటూరు, కొత్త కాలనీ దగ్గర, కొత్త గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, శ్రీ కామాక్షి నగర్ ఏరియా, రీ సర్వే. నెం. 228/ఇ, అంకిరెడ్డిపాలెం గ్రామ డి.నెం.228 వద్ద (28.1/2 సెంట్లు) 1379.40 చ॥గ॥ల విస్తీర్ణం గల ఖాళీ ఇంటి స్థలం యావత్తు ఆస్తి శ్రీమతి రాయిన విజయలక్ష్మి, భర్త: కోటేశ్వరరావు & శ్రీ కోల ఆదినారాయణ, తండ్రి : బలరామయ్య గారి పేరున ఉన్నది. ఆస్తి హద్దులు : తూర్పు : శ్రీ గోరంట్ల నాగేశ్వరరావు గారి ఆస్తి, దక్షిణం : శ్రీ గాజుల నారాయణ గారి ఆస్తి, పడమర : అమ్మకందారుని ఆస్తి, ఉత్తరం : మున్సిపల్ కార్పొరేషన్ రోడ్.

రిజర్వు ధర : రూ. 1,33,41,500/- | ధరావత్తు : రూ. 13,34,150/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

ఆస్తినెం. 3: గుంటూరు, పొన్నూరు రోడ్, అరండల్‌పేట పొడిగింపు, డి. నెం. 17-11-19, పంచవటి అపార్ట్మెంట్స్ లో బ్లాక్ 1 నందలి 44 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా గల స్థలము అందుగల మొదటి అంతస్తులో ఫ్లాట్ నెం. 104, ప్లింత్ ఏరియా 1100 చ॥అ॥లు సహా యావత్తు ఆస్తి శ్రీ ఉప్పు సత్యనారాయణ, తండ్రి : లక్ష్మయ్య గారి పేరున ఉన్నది. ఆస్తి హద్దులు : తూర్పు : ఉమ్మడి వరండా, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై.

రిజర్వు ధర : రూ. 31,63,000/- | ధరావత్తు : రూ. 3,16,300/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం **https://www.ibapi.in** మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్ సైట్ : **www.unionbankofindia.co.in** నందు చూడగలరు. అధీకృత అధికారి / ఛీఫ్ మేనేజర్ గారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఏటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం **Mail ID: arb.vijayawada@unionbankofindia.bank** లతో సంప్రదించవచ్చు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 లోని రూలు 8(6)/ రూలు 9(1) అనుసరించి చట్టబద్ధమైన
15 రోజుల అమ్మకం నోటీసు
చెల్లించవలసిన బకాయిలను పూర్తిగా చెల్లించని సందర్భంలో పైన తెలిపిన తేదీన ఈ-వేలం అమ్మకం నిర్వహణ గురించి సదరు ఋణ గ్రహీతలు / హామీదారులు వారికి సెక్యూరిటీ ఇంటరెస్ట్(ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని 8(6) రూలు 9(1) క్రింద దీనిని నోటీసుగా పరిగణించవలెను.

తేది : 25-04-2023
ప్రదేశం : విజయవాడ

ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ

మహిళల జీవితాల్లో నవోదయం

నవరత్నాల పథకాలతో రాష్ట్రంలో మహిళల జీవితాల్లో నవోదయం వెలుగు చూస్తోంది. ప్రభుత్వం ఇస్తున్న చేయూత, ఆసరాతో మహిళలు వివిధ రకాల యూనిట్ల ద్వారా జీవనోపాధి పొందుతున్నారు. ఆర్థికంగా తమ కుటుంబాలకు అండగా నిలుస్తున్నారు. మహిళా సాధికారతకు నిదర్శనంగా నిలుస్తున్నారు. ఇదంతా జగనన్న చలవేనని అక్క చెల్లెమ్మలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.



వీరులపాడు మండలంలో వైఎస్సార్ చేయూత పథకంలో అందించిన గొర్రెలు

- నవరత్నాలతో జీవనోపాధికి బాటలు
- లాభసాటిగా గొర్రెలు, గేదెలు, పెరటి కోళ్ల పెంపకం
- ప్రభుత్వ సహాయంతో ఆర్థికంగా నిలదొక్కుకుంటున్న కుటుంబాలు

గాంధీనగర్(విజయవాడ సెంట్రల్): మహిళల సంక్షేమం, అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తోంది. నవరత్నాల పథకాల ద్వారా వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తోంది. మహిళల శాశ్వత జీవనోపాధికి బాటలు వేస్తోంది. వైఎస్సార్ చేయూత ద్వారా ప్రభు త్వం ఆర్థిక సహాయంతో పాటు బ్యాంక్ లింకేజీ అందించి చిరు వ్యాపారాలు, పశుపోషణ ద్వారా ఆర్థిక కార్యకలాపాలు నిర్వహించేలా ప్రోత్సహిస్తోంది. వైఎస్సార్ చేయూత పథకం ద్వారా సెల్ఫ్ హెల్ప్ గ్రూపు(ఎస్‌హెచ్‌జీ) మహిళలకు ఏటా ప్రభుత్వం రూ.18,750 అందిస్తోంది. దీనికి తోడు బ్యాంకులు, స్త్రీనిధి, ఉన్నతి ద్వారా వారికి అవసరమైన రుణ సదుపాయం కల్పించి జీవనోపాధికి బాటలు వేసుకునే విధంగా చేయూతనిస్తోంది. గ్రామీణ వ్యవసాయ కుటుంబాలకు చెందిన మహిళలు ఈ పథకంలో పెరటి కోళ్ల పెంపకం, గొర్రెలు/మేకలు పెంపకం, పాడి గేదెలు, ఆవుల పెంపకం వంటి యూనిట్లు నెలకొల్పి ఆర్థికంగా బలోపేతం అవుతున్నారు. పెరటి కోళ్లు, గొర్రెలు, మేకలు పెంచి మాంసం ఉత్పత్తులను విక్రయిస్తున్నారు. పాడి గేదెల పోషణ ద్వారా నెలవారీ ఆదాయం పొందుతున్నారు.

ఎన్టీఆర్ జిల్లాలోని 16 మండలాల్లో గత ఆర్థిక సంవత్సరం వెయ్యి పెరటి కోళ్ల పెంపకం యూనిట్లు, గొర్రెలు, మేకల పెంపకం యూనిట్లు 219, ఆవులు/ గేదెలు పెంపకం యూనిట్లు 240 అందజేశారు. ఈ ఏడాది మరింతమంది మహిళలకు జీవనోపాధి కల్పించాలని సరికొత్తగా లక్ష్యాలను నిర్దేశించారు. 1500 ఆవు/ గేదెల యూనిట్లు, 3500 గొర్రె/మేకల యూనిట్లు, 2500 పెరటి కోళ్ల పెంపకం యూనిట్లు ఇవ్వాలని లక్ష్యంగా నిర్దేశించారు. కృష్ణాజిల్లాలో 520 పెరటి కోళ్ల యూనిట్లు పంపిణీ చేశారు.

రోజూ రూ.800 ఆదాయం వస్తోంది



నాకు స్త్రీ నిధి రుణం రూ.లక్ష వచ్చింది. ఆసరా కింద మరో రూ.16 వేలు వచ్చాయి. వాటికి కొంత సొంత డబ్బు కలిపి రూ.1.70 లక్షలతో రెండు పాడి గేదెలు కొనుగోలు చేశాం. అవి ఒక్కొక్కటి రోజుకు 9 లీటర్ల పాలు ఇస్తున్నాయి. దీని ద్వారా రోజుకు రూ.800 వరకు ఆదాయం వస్తోంది. నెలకు రూ.8 వేల రుణం చెల్లిస్తున్నాం. మా కుటుంబానికి మంచి భరోసా లభించింది.

–అలేఖ్య, పెనుగంచి ప్రోలు

గురుకుల పాఠశాలల్లో అడ్మిషన్లకు గడువు పెంపు

భవానీపురం(విజయవాడపశ్చిమ): ఎన్టీఆర్ జిల్లా పరిధిలోని ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాఠశాలల్లో 5, 6, 7, 8 తరగతులకు, జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం ఇంటర్మీడియెట్, డిగ్రీ కోర్సుల్లో ప్రవేశానికి గడువు పెంచినట్లు ఏపీ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రిన్సిపాల్ జి.ఎమిలి కాంతమ్మ ఒక ప్రకటనలో తెలియజేశారు. 2023–24 విద్యా సంవత్సరం అడ్మిషన్స్ కోసం నిర్వహించే ఏపీఆర్ఎస్ క్యాట్ – 2023, ఏపీఆర్‌జేసీ అండ్ డీ సెట్ – 2023 దరఖాస్తుల స్వీకరణ గడువు తేదీని ఈ నెల 28వ తేదీ వరకు పొడిగించినట్లు వివరించారు. దరఖాస్తులను https://aprs.apcfss.in ద్వారా ఆన్‌లైన్‌లో సమర్పించాలని సూచించారు. ఇకపై గడువు తేదీ పెంచే అవకాశం లేదని పేర్కొన్నారు. ఇతర వివరాలకు 8978344949 మొబైల్ నెంబర్‌లో సంప్రదించాలని కోరారు.

ప్రశాంతంగా అంబేడ్కర్ ఓపెన్ వర్సిటీ పరీక్షలు

మధురానగర్(విజయవాడసెంట్రల్): మాచవరం ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ కళాశాలలో మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. లైబ్రరీ సైన్స్ ఫస్ట్ సెమిస్టర్ పరీక్షకు 205 మంది హాజరుకాగా ముగ్గురు గైర్హాజరయ్యారు. ఎంబీఏ ఫస్ట్ సెమిస్టర్ పరీక్షకు 14 మంది హాజరయ్యారు. మాస్ కమ్యూనికేషన్ అండ్ జర్నలిజం ఫస్ట్ సెమిస్టర్ పరీక్షకు 8 మంది హాజరు కాగా ఇద్దరు గైర్హాజరయ్యారు. పరీక్షల నిర్వహణను అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ అడిషనల్ చీఫ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.అజంతకుమార్ పర్యవేక్షించారు.

ఒకటి నుంచి చదరంగంలో ఉచిత శిక్షణ

విజయవాడ స్పోర్ట్స్: దివ్యాంగులు, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు చెస్ ఉచిత శిక్షణ తరగతులు మే ఒకటో తేదీ నుంచి నిర్వహిస్తున్నట్లు ఎస్ఆర్ఆర్ చెస్ అకాడమీ అధినేత పి.రేణుక తెలిపారు. విజయవాడ నగరంలోని మారుతీనగర్, సింగ్‌నగర్, సత్యనారాయణపురం, భవానీపురం, వన్‌టౌన్, పోరంకి ప్రాంతాల్లోని అకాడమీ బ్రాంచ్‌లలో ఉచిత శిక్షణ తరగతులు జరుగుతాయన్నారు. మరిన్ని వివరాలకు 97007 75220, 92471 53387ను సంప్రదించి ఈ శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

అక్రమ మైనింగ్ అవాస్తవం

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): అక్రమ మైనింగ్ జరుగుతోందంటూ మంగళవారం ఓ పత్రికలో వచ్చిన కథనాన్ని జిల్లా అటవీ అధికారి ఏవీఎస్ఆర్‌పి అప్పన్న, క్షేత్ర అధికారి కె.శ్రీనివాసులు రెడ్డి ఒక సంయుక్త ప్రకటనలో ఖండించారు. ఈ కథనంలో వాస్తవం లేదన్నారు. రిజర్వ్ ఫారెస్ట్‌లో ఎక్కడా అక్రమ తవ్వకాలు జరగలేదన్నారు. కొత్తూరు తాడేపల్లి, జక్కంపూడి, పాతపాడు, పి.నైనవరం, వెలగలేరు గ్రామాల్లో రిజర్వు ఫారెస్ట్‌లో అక్రమ తవ్వకాలు జరగలేదని, ఆయా గ్రామాల్లో రెవెన్యూ భూములు, పోలవరం కుడి కాలువ మళ్లింపు ఏరియాలో మాత్రమే తవ్వకాలు చేపట్టారన్నారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ బృందం పరిశీలనలోనూ రిజర్వ్ ఫారెస్ట్‌లో అక్రమ తవ్వకాలు జరిగినట్లు ఎక్కడా గుర్తించలేదన్నారు. ఇటువంటి నిరాధార కథనాలు రాసేటప్పుడు సంబంధిత అధికారుల వివరణ తీసుకోవాలన్నారు.

గంజాయి విక్రేతలపై పీడీ యాక్ట్

విజయవాడ స్పోర్ట్స్: విజయవాడ నగరంలో ఇద్దరు గంజాయి విక్రయదారులపై పీడీ యాక్ట్ అమలు చేస్తూ ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ టి.కె.రాణా మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. అజిత్‌సింగ్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మల్లవరపు విజయ్‌కుమార్ అలియాస్ జెమిని, కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలో రావి మహేష్ కుమార్ కొన్నేళ్లుగా గంజాయి విక్రయిస్తూ జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్న నేపథ్యంలో ఆ ఇద్దరు నిందితులపై పీడీ యాక్ట్ అమలు చేస్తూ చర్యలు తీసుకుంటున్నట్లు సీపీ రాణా తెలిపారు. 2009లో అప్పటి సీపీగా పని చేసిన రాజేంద్రనాథ్‌రెడ్డి మొట్టమొదటిసారిగా గంజాయి అమ్మకందారులపై పీడీ యాక్ట్ అమలు చేశారు. 15 ఏళ్ల తరువాత శాంతిభద్రతల పరిరక్షణకు తిరిగి ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు సీపీ తెలిపారు. వీరిద్దరూ గంజాయి కేసుల్లో పలు మార్లు పట్టుబడి జైలు జీవితం అనుభవించినా, వారి ప్రవర్తనలో మార్పు రాకపోగా, జిల్లాలోని యువతను మత్తుకు బానిసలు చేస్తున్నట్లు తమ విచారణలో వెల్లడైందని సీపీ చెప్పారు. నగరంలో గంజాయి విక్రయదారులు, వినియోగదారులపై ప్రత్యేక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు. నగరంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్న 19 మందిని జిల్లా బహిష్కరణ చేశామని, వీరిలో 15 మంది గంజాయి విక్రయదారులు ఉన్నట్లు గుర్తించామన్నారు. గడిచిన నాలుగు నెలల్లో గంజాయి కలిగి ఉన్న 192 మందిపై కేసులు నమోదు చేశామన్నారు.



రెండు కరోనా కేసులు

గుంటూరు మెడికల్: జిల్లా వ్యాప్తంగా మంగళవారం రెండు కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి.



నిమ్మకాయల ధరలు

తెనాలిటౌన్: తెనాలి మార్కెట్‌యార్డులో మంగళవారం క్వింటా నిమ్మకాయలు కనిష్ట ధర రూ.3,500, గరిష్ట ధర రూ.5,600, మోడల్ ధర రూ.4,600 వరకు పలికింది.

ఆదిశంకరాచార్యులకు అభిషేకాలు



వెల్లటూరు(భట్టిప్రోలు): ఆదిశంకరాచార్యుల వారి జయంతి పురస్కరించుకుని వెల్లటూరులోని శంకర మఠంలో ఆదిశంకరాచార్యుల వారికి మంగళవారం అభిషేకాలు నిర్వహించారు.

న్యూస్‌రీల్

29న సీనియర్ అథ్లెటిక్ ఎంపికలు

పాత గుంటూరు: అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 29వ తేదీన బీఆర్ స్టేడియంలో గుంటూరు జిల్లాలోని పురుషులు, మహిళలకు సీనియర్ అథ్లెటిక్ ఎంపికలను నిర్వహిస్తున్నట్లు జిల్లా అథ్లెటిక్స్ సంఘం కార్యదర్శి జి.వి.ఎస్.ప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపికలో పాల్గొనదలచిన క్రీడాకారులు తమ వయస్సు ధ్రువీకరణ పత్రంతోపాటు రెండు పాస్‌పోర్టు సైజు ఫొటోలు, ఆధార్ కార్డును తీసుకుని ఈనెల 29వ తేదీ ఉదయం 8 గంటలకు బీఆర్ స్టేడియంలోని జిల్లా అథ్లెటిక్స్ సంఘం కార్యాలయంలో అందజేయాలని ఆయన కోరారు. ఇతర వివరాలకు 9666635296 నెంబర్లలో సంప్రదించాలని ఆయన తెలిపారు.

యార్డుకు 1,22,359 బస్తాల మిర్చి



కొరిటెపాడు(గుంటూరు): గుంటూరు మార్కెట్ యార్డుకు మంగళవారం 1,22,359 మిర్చి బస్తాలు రాగా, గత నిల్వలతో కలిపి ఈ–నామ్ విధానం ద్వారా 1,18,515 బస్తాలు అమ్మకాలు జరిగాయి. నాన్ ఏసీ కామన్ రకం 334, నెంబర్–5, 273, 341, 4884, సూపర్–10 రకాల మిర్చి సగటు ధర రూ.9,500 నుంచి రూ.23,000 వరకు పలికింది. నాన్ ఏసీ ప్రత్యేక రకం తేజ, బాడిగి, దేవనూరు డీలక్స్ రకాల మిర్చి సగటు ధర రూ.9,000 నుంచి రూ.25,000 వరకు పలికింది. తాలు రకం మిర్చికి రూ.5,000 నుంచి రూ.13,500 వరకు ధర లభించింది. అమ్మకాలు ముగిసే సమయానికి యార్డులో ఇంకా 85,389 బస్తాలు మిర్చి నిల్వ ఉన్నట్లు యార్డు ఉన్నత శ్రేణి కార్యదర్శి ఐ.వెంకటేశ్వరరెడ్డి తెలిపారు.

సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం మంగళవారం 523.00 అడుగుల వద్ద ఉంది. ఇది 154.8020 టీఎంసీలకు సమానంగా ఉంది. సాగర్ జలాశయం నుంచి ఎస్‌ఎల్‌బీసీకి 1,800 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. కుడికాలువకు నీటిని నిలుపుదల చేశారు. దీంతో సాగర్ జలాశయం నుంచి మొత్తం ఔట్‌ఫ్లోగా 1,800 క్యూసెక్కులు విడుదలవుతోంది. శ్రీశైలం జలాశయం నుంచి సాగర్ జలాశయానికి 1,800 క్యూసెక్కులు వచ్చి చేరుతోంది. శ్రీశైలం జలాశయం నీటిమట్టం 804.40 అడుగుల వద్ద ఉంది. ఇది 31.2203 టీఎంసీలకు సమానం.

ముగిసిన తిరునక్షత్ర ఉత్సవాలు



తాడేపల్లిరూరల్: తాడేపల్లి పట్టణ పరిధిలోని సీతానగరం విజయకీలాద్రి దివ్యక్షేత్రంపై నిర్వహిస్తున్న తిరునక్షత్ర ఉత్సవాలు మంగళవారంతో ముగిసినట్లు జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ మేనేజర్ పురాణం వెంకటాచార్యులు తెలియజేశారు. ఈనెల 21వ తేదీనుంచి త్రిదండి చిన శ్రీమన్నారాయణ రామానుజ జీయర్‌స్వామి మంగళ శాసనాలతో రామానుజుల వారికి నిర్వహిస్తున్న తిరునక్షత్ర ఉత్సవాలలో భాగంగా నవకలశ స్నపనమ్, అలంకరణ, తామర పుష్పాలతో సహస్ర నామార్చన, తిరునక్షత్ర తనియన్, సేవాకాలం కార్యక్రమాలు వైభవంగా జరిగాయన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రామానుజుల వారిని దర్శించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించినట్లు తెలిపారు. విజయకీలాద్రి అర్చకులు, జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వేద విద్యార్థులు పాల్గొన్నారు.

రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోండి

డీఏఓ నున్న వెంకటేశ్వర్లు

కొరిటెపాడు(గుంటూరు): రాష్ట్ర ప్రభుత్వం సాగుకు సాయమందించేందుకు ప్రవేశపెట్టిన వైఎస్సార్ రైతు భరోసా, కేంద్ర ప్రభుత్వ పీఎం కిసాన్ పథకాలకు అర్హులైన రైతులు ఈ నెలాఖరులోపు రైతు భరోసా కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి నున్న వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం ఆయన 'సాక్షి'తో మాట్లాడారు. ఇప్పటికే రైతు భరోసా, పీఎం కిసాన్ పథకాలను వినియోగించుకుంటున్న రైతులు తప్పనిసరిగా ఈ–కేవైసీ చేయించుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ గ్రామీణ యువతకు ఉపాధి కల్పించడానికి 40 శాతం సబ్సిడీతో డ్రోన్ స్ప్రేయర్లను మంజూరు చేస్తోందని, కావలసిన వారు గ్రూపుగా ఏర్పడి సంబంధిత వ్యవసాయాధికారిని సంప్రదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

జయజల ధ్వానాలు

పల్నాడు కలల జలసిరి సాకారం కానుంది. కరువు సీమలో రతనాల ధార కురిపించే వరాల పథకానికి మార్గం సుగమమైంది. జనజీవితాల్లోకి సంతోషాలను ఎత్తిపోసే వరికపూడిసెల పథకానికి కేంద్ర ప్రభుత్వం పర్యావరణ, అటవీ అనుమతులు జారీ చేసింది. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి నాలుగేళ్ల నిర్విరామ కృషి ఫలించింది. ఏడు దశాబ్దాల కల నెరవేరే రోజు త్వరలోనే రానుంది. ఫలితంగా రైతుల జయజయ ధ్వానాలతో పల్నాడు మార్మోగుతోంది.

- వరాల 'వరికపూడిసెల' సాకారం!
- నెరవేరనున్న ఏడు దశాబ్దాల ఆకాంక్ష
- ప్రాజెక్టుకు కేంద్ర అటవీ, పర్యావరణ అనుమతులు జారీ
- సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విశేష కృషి ఫలితమే
- పల్నాడు వాసుల హర్షాతిరేకాలు



వరికపూడిసెల ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతం ఇదే

వెల్దుర్తి/వినుకొండ(నూజెండ్ల): పల్నాడు ప్రాంతంలోని వెల్దుర్తి, దుర్గి, బొల్లాపల్లి, కారంపూడి, ప్రకాశం జిల్లా పుల్లల చెరువు మండలాల సాగు, తాగునీటి అవసరాలు తీర్చే నిమిత్తం గత ప్రభుత్వాలు వరికపూడిసెల ఎత్తిపోతల నిర్మాణానికి శ్రీకారం చుట్టాయి. కానీ ఆచరణలో నిర్మాణం చేపట్టలేకపోయాయి. కేంద్రం నుంచి రావాల్సిన పర్యావరణ, అటవీ అనుమతులు సాధించలేకపోయాయి. ఈ ప్రాంత ప్రజల కష్టాలను గుర్తించిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2016లో వరికపూడిసెల సాధనకు శ్రీకారం చుట్టారు. మాచర్లలో కరువు ధర్నా నిర్వహించారు. అధికారంలోకి రాగానే ప్రాజెక్టు నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అన్నట్టుగానే అధికారం చేపట్టాక ఎత్తిపోతల నిర్మాణంపై ప్రత్యేకశ్రద్ధ పెట్టారు. రూ.1,273 కోట్లు కేటాయించారు. కేంద్ర పర్యావరణ, అటవీ అనుమతులు సాధించేందుకు విశేష కృషిచేశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కేంద్ర మంత్రుల వద్దకు వెళ్లి అనుమతుల కోసం నిరంతరం శ్రమించారు. అటవీ మంత్రి భూపేంద్ర యాదవ్‌ను కలిసి ప్రాజెక్టు ప్రాధాన్యం వివరించి అనుమతులు తీసుకురావటంలో సఫలీకృతులయ్యారు. ఈ విషయంలో ఎంపీకి ఎమ్మెల్యేలు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, బొల్లా బ్రహ్మనాయుడు పూర్తి సహకారం అందించారు. రాష్ట్ర ప్రభుత్వ అనుమతులు మంజూరు చేయించి కేంద్రానికి ఫైల్ పంపడంలో కీలకపాత్ర పోషించారు. 2024 ఎన్నికలలోపు ఈ ప్రాజెక్టు నిర్మాణానికి అనుమతులు తీసుకురాకపోతే ఎన్నికలలో పోటీ చేయనని పిన్నెల్లి భీష్మించారు కూడా. త్వరలోనే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయించేందుకు ప్రజాప్రతినిధులు సిద్ధమయ్యారు. పథకం పూర్తయితే పల్నాడు జిల్లా ఆవిర్భావం తర్వాత తొలి ప్రాజెక్టుగా గుర్తింపు పొందుతుంది. ముఖ్యంగా పంపుహౌస్, ప్రెజర్ ట్యాంక్, ఇతర నిర్మాణాలు చేపట్టనున్నారు.

వరికపూడిసెల స్వరూపం ఇలా..	
ప్రాజెక్టు అంచనా వ్యయం	రూ.1,273 కోట్లు
సాగునీరు పొందే ఆయకట్టు	1,04,000 ఎకరాలు
దాహార్తి తీరే ప్రజల సంఖ్య	4,50,000

గత ప్రభుత్వం మోసం

1996లో ఈ ప్రాజెక్టుకు అప్పటి సీఎం చంద్రబాబు ఎటువంటి అనుమతులు తీసుకోకుండా శంకుస్థాపన చేసి చేతులు దులుపుకున్నారు. 2014 నుంచి దీని గురించి అసలు పట్టించుకోలేదు. గత ఎన్నికల ముందు 2019 ఫిబ్రవరిలో హడావుడిగా కేంద్రం అనుమతులు లేకుండానే రూ.300ల కోట్లతో టెండర్లు పిలిచారు. ఈ ప్రాంత ప్రజలను దగా చేయాలని చూశారు.

ఆనందం అనిర్వచనీయం



వరికపూడిసెల ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వ అనుమతులు సాధించడం ఆనందంగా ఉంది. ఇది మరిచిపోలేని, అనిర్వచనీయమైన అనుభూతి. ఎన్నుకున్న ప్రజలకు న్యాయం చేశామన్న సంతృప్తి దక్కింది. ఈ విజయంలో మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, అటవీ, నీటిపారుదల శాఖ అధికారులు నాకు అడుగడుగునా సహకారం అందించారు. వారికి కృతజ్ఞతలు.

– లావు శ్రీకృష్ణదేవరాయలు, పార్లమెంటు సభ్యులు, నరసరావుపేట

వాటర్ గ్రిడ్ పథకానికీ ఉపయోగం



ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు వరికపూడిసెల ప్రాజెక్టు నిర్మాణానికి ప్రజాప్రతినిధులమంతా కృషి చేశాం. పలుమార్లు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోపాటు నీటిపారుదల శాఖ మంత్రిని కలిసి విన్నవించాం. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి మార్గం సుగమం కావడం అభినందనీయం. ప్రాజెక్టు ద్వారా వెల్దుర్తి, దుర్గి, బొల్లాపల్లి మండలాల్లోనే సుమారు 70వేల ఎకరాలకు సాగునీరు, 4.5 లక్షల మందికి తాగునీరు అందుతుంది. వాటర్ గ్రిడ్ పథకానికి కూడా ఎంతో ఉపయోగం.

–ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

సీఎం జగన్ కృషి హర్షణీయం



గతంలో 1996లో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ పథకానికి శంకుస్థాపన చేశారు. అప్పటి రాళ్లు అలంకారప్రాయంగా మారాయి. 2008లో వైఎస్ రాజశేఖరరెడ్డి లక్ష ఎకరాలకు సాగునీరు అందించే ఉద్దేశంతో ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. ఆయన ఆకస్మిక మరణం తర్వాత ఈ ప్రాజెక్టు గురించి ఎవరూ పట్టించుకోలేదు. ఇప్పుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వ అనుమతులు తీసుకొచ్చేందుకు విశేష కృషి చేశారు. జగన్ హయాంలోనే ఈ ప్రాజెక్టు పూర్తవుతుందనే నమ్మకం ఉంది. సీఎం కృషి హర్షణీయం.

– రమావత్ కృష్ణానాయక్, నంగారాభేరి సేవాలాల్ అధ్యక్షులు

ఏడు దశాబ్దాల కల.. సాకారమవుతున్న వేళ

- పల్నాడు రైతులకు వరిక పూడిసెల వరమిచ్చిన సీఎం వైఎస్ జగన్
- ప్రభుత్వ విప్ పీఆర్కే వెల్లడి

మాచర్ల: వరికపూడిసెల ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు లభించటం ఆనందదాయకమని, ఇది సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ రోజని, ఇందుకు కారకులైన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పల్నాడు రైతుల గుండెల్లో దేవుడుగా నిలుస్తారని వైఎస్సార్ సీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మాచర్లలోని తన క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో పార్టీ యువజన విభాగం రీజినల్ కన్వీనర్ పిన్నెల్లి వెంకట్రామిరెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. పల్నాడు రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని సీఎం జగన్ వరికపూడిసెల కోసం విశేష కృషి చేసి నేడు కేంద్రం నుంచి అనుమతులు తీసుకొచ్చారన్నారు. వరికపూడిసెలకు అన్ని అనుమతుల కోసం ఎంపీ లావు కృష్ణదేవరాయలుతో కలిసి తాను కృషి చేసినట్లు తెలిపారు. 2019 ఎన్నికలలో తాను వైఎస్ జగన్ దృష్టికి సమస్యను తీసుకెళ్లానన్నారు. ఆయన అనుమతితో ప్రచారంలో భాగంగా వరకపూడిసెల తేలేకపోతే 2024 ఎన్నికలలో పోటీ చేయనని చెప్పానని, ఈ విషయంపై ప్రతిపక్షాలు నిన్నటి వరకు అవహేళన చేశాయన్నారు. తాను పట్టించుకోలేదని, తమ నాయకుడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డిపై నమ్మకంతో తానున్నానని గర్వంగా చెబుతున్నానని తెలిపారు. సీఎం జగన్ రైతుల గుండెల్లో నిలిచిపోయేలా త్వరితగతిన నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. పల్నాడు రైతుల తరఫున సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి, ఎంపీ లావు కృష్ణదేవరాయలుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి, నాయకులు పీఆర్కేను సత్కరించారు.



విలేకరులతో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ పీఆర్కే, చిత్రంలో పీవీఆర్ తదితరులు

బాబు ఫ్లాప్ షో...!

- అమరావతిలో నిరుత్సాహంగా సాగిన చంద్రబాబు పర్యటన
- జనం లేక రోడ్డుషో, బహిరంగ సభ అట్టర్ ఫ్లాప్
- స్థానికులు రాకపోవడంతో పక్క నియోజకవర్గాల నుంచి తరలింపు
- పెదకూరపాడుకు అభ్యర్థిని ప్రకటించాలని కార్యకర్త కోరగా చంద్రబాబు ఆగ్రహం
- జూ.ఎన్టీఆర్ జెండాలతో చంద్రబాబుకు వ్యతిరేక సెగ
- నేడు పెదకూరపాడు, సత్తెనపల్లి నియోజకవర్గాలలో బాబు పర్యటన

సాక్షి, నరసరావుపేట, పెదకూరపాడు : ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా అమరావతిలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు నిర్వహించిన రోడ్‌షో, బహిరంగ సభ అట్టర్ ఫ్లాప్ అయ్యింది. మండలంలోని వైకుంఠపురం గ్రామం నుంచి అమరావతి వరకు నిర్వహించిన రోడ్ షోలో జనం రాకపోవడంతో పార్టీ పెద్దలు తీవ్ర నిరాశలో ఉన్నారు. పెద్ద జెండాలను పట్టుకునేందుకు కూలీకి వచ్చిన జనంతోపాటు పక్క నియోజకవర్గాలైనా తాడికొండ, గురజాల నుంచి కార్యకర్తలను తరలించారు. రోడ్ షోలో కొంత మంది కార్యకర్తలు జూనియర్ ఎన్టీఆర్ జెండాలతో హడావుడి చేయడంతో చంద్రబాబుకు చికాకు గురయ్యారు.

మద్యం మత్తులో...

చంద్రబాబు పర్యటనలో మద్యం ఏరులై పారింది. నియోజకవర్గ నాయకులు ప్రజలను తరలించేందుకు పెద్దఎత్తున మద్యం బాటిళ్లు అందించడంతో పలు చోట్లు పార్టీ జెండాలతో ఉన్న కార్యకర్తలు మద్యం మత్తులో రోడ్డుపైనే పడిపోయిన దృశ్యాలు కనిపించాయి. చంద్రబాబు సభలో సైతం తెలుగు తమ్ముళ్లు మత్తులో పడిపోయారు.



అమరావతిలో జనం లేక వెలవెలబోతున్న చంద్రబాబు సభ

ప్రసంగం ముగియకుండానే ఖాళీ..

ఒక పక్క చంద్రబాబు ప్రసంగిస్తుండగా మరో పక్క మహిళలు వెళ్లిపోయిన దృశ్యాలు కనిపించాయి. సభా ప్రాంగణం చిన్నగా ఉన్నా పూర్తిగా జనంతో నిండకపోవడంతో ఒక్క పక్కనే ఉండి చంద్రబాబు ప్రసంగించారు.

మా అభ్యర్థి ఎవరు సర్..?

చంద్రబాబు ప్రసంగ సమయంలో మా పెదకూరపాడు టీడీపీ అభ్యర్థి ఎవరు సారూ.. అంటూ కార్యకర్తలు చంద్రబాబును ప్రశ్నించగా అభ్యర్థి సంగతి మీకేందుకు మీ హద్దుల్లో మీరు ఉండండి. సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటాను అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో టీడీపీ కేడర్ గందరగోళంలో పడింది. మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్, ఎన్ఆర్ఐ వట్టికుంట శేషగిరి రావు వర్గాల మధ్య పలు చోట్లు విభేదాలు చోటు చేసుకున్నాయి.

నేడు పెదకూరపాడు మీదుగా సత్తెనపల్లికి..

చంద్రబాబు నాయుడు బుధవారం అమరావతిలోని జేబీ గార్డెన్‌లో ముస్లిం మైనార్టీలతో ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నారు. అనంతరం అమరావతి నుంచి పెదకూరపాడు మీదుగా సత్తెనపల్లిలో జరిగే ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొంటారు.

నేటి పర్యటన ఇలా ..

సత్తెనపల్లి: ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు బుధవారం పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో పర్యటించనున్నారని ఆ పార్టీ నాయకులు మంగళవారం తెలిపారు. పెదకూరపాడు నియోజకవర్గం నుంచి సాయంత్రం బయలుదేరి సత్తెనపల్లి పట్టణానికి రోడ్ షో ద్వారా చేరుకుంటారు. పట్టణంలోని శరభయ్య గుప్తా హిందూ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో నిర్వహించే బహిరంగ సభలో మాట్లాడతారు. ఈ నెల 27న ఉదయం బీసీల ఆత్మీయ సదస్సులో పాల్గొంటారన్నారు.

గొలుసు దొంగల ముఠా అరెస్ట్



మాట్లాడుతున్న ఏఎస్పీ శ్రీనివాసరావు, పక్కన డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ రాజశేఖర్ రెడ్డి

- పోలీసుల అదుపులో నలుగురు యువకులు
- నిందితుల్లో ఒకరు ఎంబీఏ విద్యార్థి
- రూ. 15 లక్షలు విలువ చేసే బంగారు ఆభరణాలు, రెండు స్కూటీలు స్వాధీనం

నగరంపాలెం: ఒంటరి మహిళల మెడల్లో బంగారు గొలుసులు తెంచుకుపోయే నలుగురు యువకుల ముఠాను పట్టాభిపురం, పెదకాకాని పోలీసులు అరెస్ట్ చేసినట్లు జిల్లా ఏఎస్పీ (క్రైం) ఎ.శ్రీనివాసరావు తెలిపారు. రూ.15 లక్షలు విలువ చేసే బంగారు ఆభరణాలు, రెండు స్కూటీలు స్వాధీనం చేసుకున్నారు. నగరంపాలెం జిల్లా పోలీస్ కార్యాలయ (డీపీఓ) ఆవరణలోని స్పందన హాల్‌లో మంగళవారం కేసు వివరాలను ఏఎస్పీ వెల్లడించారు. పట్టాభిపురం, పెదకాకాని పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఇటీవల బంగారు గొలుసు తెంచుకుపోయే ఘటనలపై ఫిర్యాదులందాయని, జిల్లా ఎస్పీ కె.ఆరిఫ్ హఫీజ్ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు ముమ్మరం చేశామన్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో మంగళవారం సాయంత్రం గుజ్జనగుండ్లలోని పార్కు వద్ద అనుమానాస్పదంగా సంచరిస్తున్న సంగడిగుంట రెడ్లబజార్ మూడో వీధికి చెందిన యక్కంటి తులసీరామిరెడ్డి అలియాస్ రాము, ఎల్ఆర్ కాలనీ వాసి కంచర్ల సాయికుమార్ అలియాస్ బుజ్జి, సంగడిగుంట పవర్‌పేట 4వ వీధికి చెందిన మేడికొండూరు విశాల్‌కుమార్, ఎల్ఆర్ కాలనీ ప్రత్తిపాటి వారి వీధికి చెందిన పెద్దింటి గోపాలసాయిని అదుపులోకి తీసుకుని విచారించినట్లు చెప్పారు. ఈ నలుగురు యువకులు ముఠాగా ఏర్పడి చోరీలు చేసినట్లుగా ఒప్పుకోవడంతో అరెస్ట్ చేసి, సుమారు రూ.15 లక్షలు విలువ చేసే 230 గ్రాముల బంగారు ఆభరణాలు, రెండు స్కూటీలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుల్లో తులసీరామిరెడ్డి చౌడవరంలోని ఓ ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలలో ఎంబీఏ మొదటి సంవత్సరం చదువుతుండగా, ఆన్‌లైన్ బెట్టింగ్‌లు, చెడు వ్యసనాలకు బానిసగా మారి, అడ్డదారిలో డబ్బులు సంపాదించాలనే దురాశతో స్నేహితులైన సాయికుమార్, విశాల్‌కుమార్‌తో జత కట్టి, పట్టాభిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో 8 చోరీలు, పెదకాకాని పోలీస్‌స్టేషన్ పరిధిలో ఒకటి చేసినట్లు దర్యాప్తులో వెల్లడైందని చెప్పారు. చోరీ చేసిన నగలను గోపాలసాయి విక్రయించి, ఆ సొమ్ము ముగ్గురికి ఇచ్చి, మిగతా తన వాటాగా బంగారం తీసుకునేవాడని తెలిపారు. పశ్చిమ ఇన్‌చార్జి డీఎస్పీ పి.శ్రీనివాస రావు, పట్టాభిపురం పీఎస్ సీఐ ఎస్వీ రాజశేఖర్‌రెడ్డి, ఎస్ఐ ఏక్‌నాథ్, సిబ్బంది పాల్గొన్నారు.

మలేరియాను సమూలంగా నిర్మూలిద్దాం

- నరసరావుపేటలో వరల్డ్ మలేరియా డే ర్యాలీ
- పచ్చజెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ శివశంకర్

నరసరావుపేట: మలేరియాను సమూలంగా నిర్మూలిద్దామని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ పేర్కొన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా మంగళవారం పల్నాడురోడ్డులోని జిల్లా వైద్యఆరోగ్యశాఖ కార్యాలయ నుంచి ఏర్పాటుచేసిన ర్యాలీకి కలెక్టర్ పచ్చజెండా ఊపి ప్రారంభించారు. దీంతో పాటు పట్టణ ప్రధాన వీధుల గుండా సాగిన ర్యాలీలో తాను కూడా పాల్గొన్నారు. జిల్లా మలేరియా అధికారి కె.రవీంద్రరత్నాకర్ మాట్లాడుతూ సర్ రోనాల్డ్ రాస్ అనే బ్రిటిష్ శాస్త్రవేత్త తెలంగాణ రాష్ట్రంలోని సికింద్రాబాద్‌లో పరిశోధన నిర్వహించి మలేరియా వ్యాధికి ప్లాస్మోడియం అనే పరాన్నజీవి కారణమని తెలుసుకున్నారన్నారు. ప్రతి ఏడాది ఏప్రిల్ 25న మలేరియా వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించటం జరుగుతుందన్నారు. మలేరియా సంబంధించిన పరీక్షలు, మందులు ఉచితంగా అందరికీ ప్రభుత్వం ఇస్తుందన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి.శోభారాణి మాట్లాడుతూ మలేరియా నిర్మూలనలోఅన్ని శాఖలు భాగస్వామ్యం కావాలన్నారు. జిల్లా టీబీ, లెప్రసీ నివారణాధికారి డాక్టర్ కె.పద్మావతి, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ మంజుల, డాక్టర్ నాగజ్యోతి, మలేరియా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



ర్యాలీకి పచ్చజెండా ఊపి ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ శివశంకర్

గజాపురం అటవీ ప్రాంతంలో పులుల సంచారం

దాడిలో ఆవు మృతి

దుర్గి: పల్నాడు జిల్లా నిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి ఆలయం పరిధిలోని గజాపురం అటవీ ప్రాంతంలో రెండు పెద్దపులులు సంచరిస్తున్నట్లు సమాచారం. అటవీ శాఖాధికారులు తెలిపిన వివరాల ప్రకారం ..

రెండు రోజుల క్రితం గజాపురం అటవీ ప్రాంతంలో రెండు పెద్దపులులు దాడి చేయడంతో ఓ ఆవు మృతి చెందింది. గ్రామస్తులు మృతి చెందిన ఆవును చూసి సమాచారాన్ని అటవీ శాఖాధికారులకు తెలపటంతో వారు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. దాడి చేసిన విధానాన్ని బట్టి అధికారులు పెద్ద పులులు దాడిచేసినట్లు నిర్ధారించారు. పులులు ఆవు వెనుక భాగాన్ని ఎక్కువగా గాయపరుస్తాయని వివరించారు. వీటి ఆధారాలతో సమీప ప్రాంతాన్ని క్షుణ్ణంగా పరిశీలించగా పెద్ద పులులు నడిచిన పాదముద్రలు గుర్తించారు. గత మూడు రోజుల క్రితం కొంతమంది వ్యక్తులకు రాత్రి సమయంలో పులి తారస పడింది. వారు భయం గుప్పిట్లో వెంట తీసుకొచ్చుకున్న లైట్లు ఆపేసుకొని పరారయ్యారు. విషయం బయటకు రావడంతో పరిసర గ్రామస్తులు భయాందోళనలో ఉన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు అడవికి నిప్పంటించడంతో గత రెండు రోజులుగా రాత్రింబవళ్లు మంటలు చెలరేగాయి. అడవి కొంత భాగం దగ్ధమైంది. దీనికారణంగా ఆ ప్రాంతంలో సంచరిస్తున్న పులులు రెండు బయటకు వచ్చినట్లు స్థానికులు భావిస్తున్నారు.



పెద్ద పులుల దాడిలో మృతి చెందిన ఆవు



పులి పాద ముద్రలు

బజరంగ్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

తెలంగాణ ఎమ్మెల్సీ గోరటి వెంకన్న



గోరటి వెంకన్నను సత్కరిస్తున్న బజరంగ్ ఫౌండేషన్ సీఈఓ అంబటి మురళీకృష్ణ, శ్రీనివాసరావు, సుధాకరరెడ్డి

కొరిటెపాడు(గుంటూరు): గుంటూరులోని బజరంగ్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని ప్రఖ్యాత కవి, గాయకులు, వాగ్గేయకారులు, తెలంగాణ శాసన మండలి సభ్యులు గోరటి వెంకన్న కొనియాడారు. మానవ తప్పిదాలతో కలుషితం చేసుకుంటున్న పర్యావరణాన్ని రక్షించుకునే ప్రయత్నం చేయడం, పరిసరాలను ప్లాస్టిక్ రహితంగా మలచుకోవాలన్న భావనతో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించడమే కాకుండా, గొప్ప మానవీయ దృక్పథంతో తలసేమియా చిన్నారుల కోసం 1,469 మంది రక్తదాతల నుంచి రక్తాన్ని సేకరించి వారికి అందజేయడం వంటి భారీ కార్యక్రమాలను నిర్వహించిన బజరంగ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అంబటి మురళీకృష్ణ అభినందనీయులని గోరటి వెంకన్న పేర్కొన్నారు. పట్టాభిపురంలోని బజరంగ్ కార్యాలయానికి మంగళవారం విచ్చేసిన గోరటి వెంకన్నకు బజరంగ్ ఫౌండేషన్ కార్యాక్రమాలను వ్యవస్థాపకులు అంబటి మురళీకృష్ణ వివరించారు. బజరంగ్ సామాజిక సేవా సంక్షేమ కార్యాక్రమాలు, జగన్నామ సంక్షేమ సంవత్సర కార్యక్రమాలను గోరటి వెంకన్న పరిశీలించి అభినందించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ గోరటి వెంకన్న మాట్లాడుతూ కేవలం వ్యాపార దృక్పథమే కాకుండా చుట్టూ ఉన్న సమాజం పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ సేవా కార్యక్రమాలను చేపట్టడం మానవ సంబంధాల పట్ల సంస్థ నిర్వాహకులకు ఉన్న నిబద్ధతను తెలియజేస్తుందన్నారు. సంస్థలోని వారందరిలో కనిపిస్తున్న ప్రశాంతమైన నిబ్బరమైన ప్రవర్తన ఇతరుల కోసం తాము చేయగలిగినదంతా చేయాలన్న దృక్పథం నుంచి వచ్చిందన్నారు. అటువంటి గొప్ప భావనను తన చుట్టూ ఉన్నవారిలో నెలకొల్పే విధంగా పలు కార్యక్రమాలను సమర్థంగా నిర్వహిస్తున్న అంబటి మురళీకృష్ణను ఈ సందర్భంగా అభినందించారు. తన ప్రసంగంలో భాగంగా కొండ తానెంత నిబ్బరంగా బలంగా నిలిచి ఉంటుందో తెలియజేస్తూ ఒక పాటను పాడి వినిపించారు. అలాగే నిస్వార్థ జీవన విధానంతో స్వచ్ఛమైన జీవనాన్ని సాగించే పక్షుల మాదిరి జీవించాలన్న సందేశంతో కూడిన ఓ పుల్లాపుడకా అంటూ సాగే పాటను తన అద్భుత గళంతో పలికించి సభను ఉర్రూతలూగించారు.

అనంతరం అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ తెలుగువారి పాటల్లో పల్లె సొగసులకు, ప్రకృతి సోయగాలకు, మానవ ప్రవృత్తికి తాత్విక ధోరణులతో సాగే అపురూపమైన పాటలను రచించి, గానం చేసే జానపద వాగ్గేయకారులు గోరటి వెంకన్న అని తెలిపారు. ఈ సందర్భంగా బజరంగ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అంబటి మురళీకృష్ణ, సభ్యులు కలిసి గోరటి వెంకన్నను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ప్రముఖ రచయిత తాడి ప్రకాష్, బజరంగ్ ఫౌండేషన్ డైరెక్టర్ సిద్ధినేని శ్రీనివాసరావు, ప్రాజెక్టు మేనేజర్ సుధాకరరెడ్డి, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయమే శ్రీరామరక్ష

క్షేత్ర దినోత్సవంలో జిల్లా జాయింట్ కలెక్టర్ జె.రాజకుమారి


మొక్కజొన్న పైరును పరిశీలిస్తున్న జేసీ రాజకుమారి

దావులూరు(తెనాలి): రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయశాఖ, రైతుసాధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం కొల్లిపర మండలం దావులూరు గ్రామంలో అభ్యుదయ రైతు గొట్టిముక్కల శ్రీధర్ పంటపొలంలో క్షేత్ర దినోత్సవం నిర్వహించారు. ప్రజల భాగస్వామ్యంతో ప్రకృతి వ్యవసాయం అనే ప్రభుత్వ నినాదంలో భాగంగా ఏర్పాటైన క్షేత్ర దినోత్సవంలో జిల్లా జాయింట్ కలెక్టర్, వ్యవసాయ సలహా బోర్డు కన్వీనర్ జె.రాజకుమారి పాల్గొన్నారు. రైతు శ్రీధర్ పంటపొలంలో మొక్కజొన్న పైరును పరిశీలించారు. ఆరోగ్యకరంగా ఉన్న పంట మంచి దిగుబడినిస్తుందన్న భావనకొచ్చారు. ప్రకృతి వ్యవసాయంలో సాగుచేసిన ఉత్పత్తులతో కూడిన స్టాల్‌ను పరిశీలించారు. రైతుల అనుభవాలను తెలుసుకున్నారు. సభకు జిల్లా వ్యవసాయ అధికారి నున్నా వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. జాయింట్ కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ పూర్వకాలంలో రైతులు, రైతు కుటుంబాలు నిత్యం పంటపొలంలో శ్రమించేవారని గుర్తుచేశారు. ఇంట్లో గేదెలు, ఆవులు, వాటి మలమూత్రాలను పొలాలకు వేస్తూ, రసాయనాలను అతి తక్కువగా వినియోగించేవారని చెప్పారు. మళ్లీ పాత వ్యవసాయ విధానాలను తెలుసుకుని మనంతట మనమే ఆచరించటానికి ప్రయత్నం చేస్తుండటం గొప్ప పరిణామంగా చెప్పారు. జిల్లాలో 21 వేల ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం జరుగుతోందని, దీనిని లక్ష ఎకరాలకు విస్తరించాలనే ప్రయత్నం మంచిదన్నారు. ప్రకృతి విధానంలో రైతుకు పెట్టుబడి తగ్గుతుందనీ, దిగుబడులు పెరుగుతాయని చెప్పారు. మరోవైపు భూమి ఆరోగ్యంగా ఉంటుందన్నారు. అభ్యుదయ రైతు గొట్టిముక్కల శ్రీధర్ పంటలసాగులో తన అనుభవాలను వివరించారు.

పసుపు రైతుల వినతిపై స్పందన

సభానంతరం అక్కడే ఉన్న రైతులు పసుపు పంటను దుగ్గిరాల మార్కెట్ యార్డులో విక్రయించాలంటే ముందుగా ఆర్‌బీకేల్లో నమోదు చేయమంటున్నారని, ఆర్‌బీకేలకు వెళితే, ఆన్‌లైన్‌లో నమోదుకు ఇంకా అవకాశం ఇవ్వలేదని సిబ్బంది చెబుతున్నారని జాయింట్ కలెక్టర్ రాజకుమారి దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన జేసీ రాజకుమారి మాట్లాడుతూ పసుపు కొనుగోలుకు రైతుల పేర్లు నమోదు చేయటానికి ఆన్‌లైన్‌లో పోర్టల్ ఓపెన్ చేస్తున్నట్టు తెలిపారు. రేపట్నుంచి పసుపు రైతులు రైతు భరోసా కేంద్రాల్లో సంబంధిత వివరాలను అందజేసి, ఆన్‌లైన్ పోర్టల్‌లో పేర్లు నమోదు చేసుకోవచ్చని చెప్పారు. ఇదేవిషయాన్ని ఆర్‌బీకే సిబ్బందికి చెబుతూ నమోదు చేసుకోవాలని ఆదేశించారు. ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్ట్ మేనేజరు రాజకుమారి, తెనాలి ఏడీఏ వెంకట్రావు, మండల తహసీల్దారు జి.నాంచారయ్య, ఎంపీడీవో పి.శ్రీనివాసులు, దావులూరు సెక్టార్ సీఆర్‌పీ పరిశుద్ధకుమారి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు సౌకర్యాలు కల్పించాలి

డ్వామా పీడీ శంకర్‌నాయక్

వేటపాలెం: ఉపాధి హామీ పథకంలో పనిచేసే కూలీలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని డ్వామా పీడీ శంకర్‌నాయక్ సిబ్బందిని ఆదేశించారు. మండల పరిధిలోని చల్లారెడ్డిపాలెం పంచాయతీలో ఉపాధి హామీ పథకం కింది జరుగుతున్న ఫిష్‌పాడ్, నర్సరీలను పీడీ మంగళవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ కూలీలకు వంద శాతం పనులు కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పనులు జరిగే ప్రాంతంలో ఎటువంటి అవకతవకలు జరకుండా చూడాలని తెలిపారు. ముందుగా ఫిష్‌పాడ్ పనులు, ఎన్‌ఆర్‌జీఎస్ పథకం కింద నర్సరీని పీడీ పరిశీలించారు. కూలీలకు పని ప్రాంతంలో అందిస్తున్న సౌకర్యాల గురించి కూలీలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కూలీలకు ఏర్పాటు చేసిన మజ్జిగను పంపిణీ చేశారు. వీరి వెంట ఎంపీడీఓ ఎంవీఎస్ శర్మ, చీరాల క్లస్టర్ ఏపీడీ రాజేష్, పంచాయతీ సెక్రటరీ శివలీల, ఏపీవో సుధారాణి పాల్గొన్నారు.

అంతర్జాతీయ క్రీడాకారుడికి సన్మానం


శివనాగిరెడ్డిని అభినందిస్తున్న జిల్లా స్పోర్ట్స్ అథారిటీ అధికారులు

జే.పంగులూరు: అంతర్జాతీయ ఖోఖో క్రీడాకారుడిని జిల్లా స్పోర్ట్స్ అథారిటీ సన్మానించింది. మార్చి 20 నుంచి 23వ తేదీ వరకు అసోం రాష్ట్రంలోని త్రిపురపురం పట్టణంలో జరిగిన 4వ ఏషియన్ ఖోఖో అంతర్జాతీయ పోటీల్లో మనదేశం బంగారు పతకం సాధించింది. ఈ జట్టులో మన రాష్ట్రం నుంచి అట్ల శివనాగిరెడ్డి కీలక పాత్రం పోషించి బంగారు పతకం వచ్చేందుకు ఎంతో కృషిచేశాడు. మంగళవారం బాపట్ల జిల్లా స్పోర్ట్స్ అథారిటీ అధ్వర్యంలో కే పాల్ శివనాగిరెడ్డిని అభినందించారు. శివనాగిరెడ్డి పంగులూరు ఎస్‌ఆర్‌ఆర్ ఖోఖో అకాడెమీలో కోచ్ మేకల సీతారామిరెడ్డి వద్ద గత 10 ఏళ్లగా శిక్షణ పొందుతున్నాడు. కార్యక్రమంలో రాష్ట్ర ఖోఖో కార్యదర్శి మేకల సీతారామిరెడ్డి, జిల్లా కబడ్డీ కోచ్ పి శైలజ, అథ్లెటిక్స్ కోచ్ ఉదయభాస్కర్, కే శివింద్రి పాల్గొని అభినందించారు.

న్యాయమూర్తుల సేవలు అభినందనీయం

పీడీజే వై.వి.ఎస్.బి.జి.పార్థసారథి

గుంటూరులీగల్: బదిలీపై వెళ్తున్న న్యాయమూర్తులు ఇక్కడ అందించిన సేవలు అభినందనీయమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి వై.వి.ఎస్.బి.జి.పార్థసారథి ప్రశంసించారు. ఇటీవల బదిలీ అయిన నాలుగో అదనపు జిల్లా జడ్జి జి.రామగోపాల్, ఒకటో అదనపు సీనియర్ సివిల్ జడ్జి డి.విజయసారథిరాజు, రెండో అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఎం.వి.శేషమ్మ, నాలుగో అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఎ.సునీత రాణి, డీఎల్ఎస్ఏ సెక్రటరీ కె.రత్నకుమార్‌కి అభినందన కార్యక్రమాన్ని మంగళవారం సాయంత్రం బార్ అసోసియేషన్ హాల్లో నిర్వహించారు. కార్యక్రమానికి బార్ అధ్యక్షుడు కె.వి.కె.సురేష్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రంలో గుంటూరు జిల్లా న్యాయవ్యవస్థకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. సుప్రీంకోర్టు వరకు వివిధ హోదాలలో జిల్లాకు చెందిన వారు ఉండటం ప్రశంసనీయం అన్నారు. జిల్లాలో విభిన్నమైన కేసులు వస్తుంటాయని, తద్వారా న్యాయమూర్తులు, న్యాయవాదులు కొత్త విషయాలు తెలుసుకుంటారని తెలియజేశారు. బదిలీపై వెళ్తున్న న్యాయమూర్తులు మాట్లాడుతూ కేసుల పరిష్కారంలో జీబీఏ న్యాయవాదుల సహకారం అభినందనీయమన్నారు. అనంతరం వీరిని సన్మానించారు. కార్యక్రమంలో బార్ ఉపాధ్యక్షుడు దాసరి ఉమామహేశ్వరరావు, ప్రధానకార్యదర్శి వంశీకృష్ణ, కార్యవర్గ సభ్యులు షేక్ సైనా, జి.విజయరాజకుమార్, స్వాతి, ఆదిలక్ష్మి, అనూరాధ, పి.రాజేష్, రాయపూడి శ్రీనివాసరావు, జి.శ్రీలక్ష్మి, పర్చూరి నంద, సీనియర్ న్యాయవాదులు చెరుకూరి సత్యనారాయణ, వై.కోటేశ్వరరావు, జి.శాంతకుమార్, అంకినీడు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్త కుమార్తె వివాహానికి నగదు కానుక

రూ.లక్ష అందజేసిన ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి


నగదు, వస్త్రాలను అందజేస్తున్న ఎమ్మెల్సీ అప్పిరెడ్డి

పట్నంబజారు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ కోసం పాటుపడుతున్న కార్యకర్త కుమార్తె వివాహానికి ఎమ్మెల్సీ, పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి అండగా నిలిచారు. సంపత్‌నగర్‌లో నివసిస్తున్న యద్దనపల్లి బాలరాజు కుమార్తె వివాహం మే నెల 7వ తేదీన జరగనుంది. ఈ నేపథ్యంలో మంగళవారం బాలరాజు ఇంటికి ఎమ్మెల్సీ అప్పిరెడ్డి స్వయంగా వెళ్లి ఆయన కుమార్తెను ఆశీర్వదించటంతోపాటు రూ.లక్ష, నూతన వస్త్రాలను పెళ్లి కానుకగా బహుకరించారు. ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి మాట్లాడుతూ పార్టీ పట్ల విధేయత, నాయకత్వం పట్ల నిబద్ధత గల కార్యకర్తలకు వైఎస్సార్ సీపీ ఎప్పుడూ తోడు–నీడగా నిలుస్తుందన్నారు. తమ నాయకుడైన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మార్గంలో నడిచే తామంతా కార్యకర్తల ప్రతి కష్టంలో, అవసరంలో ఆసరాగా నిలుస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో గుంటూరు అర్బన్ బ్యాంకు డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, స్థానిక కార్పొరేటర్ యోగేశ్వరరావు, స్థానిక నేతలు కంతేటి శ్యామ్, యద్దనపల్లి పుష్పరాజు, టెంట్ హౌస్ బాబు, సోమి కమల్, మల్లవరపు బుజ్జి, రామిశెట్టి రవి, ఖాజా మొహిద్దీన్, తన్నీరు మునుస్వామి, బట్టు జాన్సన్‌బాబు, ముత్తురాజు, మల్లె అనిల్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

వేటపాలెం: బంధువుల ఇంట్లో వేడుకకు హాజరవడానికి వెళ్తున్న వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ ఘటన మండల పరిధిలోని కొత్తపాలెం రోడ్డులో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. పర్చూరు మండలం ఉప్పుటూరు గ్రామానికి చెందిన ముప్పు రమేష్ (50) కొత్తపాలెం గ్రామంలో జరుగుతున్న బంధువుల ఫంక్షన్‌కి బైక్‌పై బయలుదేరాడు. దత్తాత్రేయ దేవస్థానం దగ్గరలోకి వచ్చేసరికి బైక్ అదుపు తప్పి రోడ్డు పక్కనే ఉన్న విద్యుత్ స్తంభాన్ని బలంగా ఢీకొట్టాడు. బైక్ నడుపుతున్న రమేష్ రోడ్డుపై పడటంతో తలకు గాయాలయ్యాయి. తీవ్ర రక్తస్రావం జరగడంతో రమేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న ఎస్సై జీ సురేష్ ఘటనా స్థలానికి చేరుకొని మృతుడి కుటుంబానికి సమాచారం అందించారు. ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు.

చిన్నారితో వృద్ధుడి అసభ్య ప్రవర్తన

కాకుమాను: చిన్నారిపై ఓ వృద్ధుడు అసభ్య ప్రవర్తన చేయడంతో పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ ఎస్.రవీంద్ర మంగళవారం తెలిపారు. ఎస్‌ఐ తెలిపిన వివరాలు.. మండలంలోని తెలగాయపాలెం పంచాయతీ పరిధిలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన ఓ చిన్నారి(8)కి అదే గ్రామానికి చెందిన ఎందేటి ప్రసాద్(60) ఆదివారం మాయ మాటలు చెప్పి తన ఇంట్లోకి తీసుకువెళ్లి అసభ్యంగా ప్రవర్తించాడు. భయాందోళనకు గురైన చిన్నారి కేకలు వేస్తూ బయటకు పరుగులు తీసి విషయాన్ని తల్లిదండ్రులు వివరించింది. సోమవారం రాత్రి చిన్నారి తల్లిదండ్రులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు. చిన్నారిని వైద్య పరీక్షల నిమిత్తం బాపట్ల ప్రజావైద్యశాలకు పంపించి వృద్ధునిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

చెల్లని చెక్కు కేసులో నిందితుడికి ఏడాది జైలు

నరసరావుపేటటౌన్: చెల్లని చెక్కు కేసులో నిందితుడికి ఏడాది జైలుతోపాటు ఫిర్యాదుదారుడికి రూ.6 లక్షల పరిహారం చెల్లించేలా 13వ అదనపు జిల్లా న్యాయమూర్తి ఓ.వెంకటనాగేశ్వరరావు మంగళవారం తీర్పు చెప్పారు. పట్టణానికి చెందిన ప్రసాద్ వద్ద 2010 ఆగస్టు 25వ తేదీన చైతన్య రూ.5 లక్షలు అప్పుగా తీసుకున్నాడు. చెల్లింపులో భాగంగా చెక్కు అందజేశాడు. ఖాతాలో నగదు లేకపోవటంతో బాధితుడు కోర్టును ఆశ్రయించాడు. నేరం రుజువు కావటంతో 2020 డిసెంబర్ 31వ తేదీన నిందితుడికి ఏడాది జైలు, రూ.6 లక్షల పరిహారం చెల్లించేలా నరసరావుపేట మొదటి అదనపు మున్సిఫ్ మేజిస్ట్రేట్ తీర్పు చెప్పారు. తీర్పుపై నిందితుడు జిల్లా కోర్టుకు అప్పీలు చేసుకోవటంతో దిగువ కోర్టు విధించిన శిక్షను యథావిధిగా ఖరారు చేస్తూ తీర్పు చెప్పారు.

డబ్బులడిగిందని కాటాతో దాడి

కారంచేడు: పండ్లు అప్పు తీసుకొని తన డబ్బులు అడిగినందుకు కాటాతో దాడి చేసింది ఓమహిళ. ఈ ఘటన స్వర్ణ గ్రామంలోని స్వర్ణమ్మతల్లి గుడి సమీపంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. పాత చీరాలకు చెందిన రమణ అనే మహిళ ప్రతి రోజూ చీరాల నుంచి వివిధ రకాల పండ్లు తీసుకొని మండలంలోని స్వర్ణ గ్రామంలోని స్వర్ణమ్మ తల్లి గుడి సమీపంలో బండిపై పెట్టుకొని అమ్ముకుంటుంది. ఈ క్రమంలో మండంలోని జరుబులవారిపాలెం గ్రామానికి చెందిన కోటేశ్వరమ్మతో పరిచయం ఏర్పడింది. ఈ పరిచయంతో గత కొన్ని రోజుల క్రితం పండ్లు అప్పుగా తీసుకొని వెళ్లింది. అప్పుగా తీసుకున్న పండ్ల డబ్బులు ఇవ్వాలని రమణ కోరింది. అక్కడ ఇద్దరి మధ్య వాదనలు, తోపులాటలు జరిగాయి. ఈ క్రమంలో బండి మీద ఉన్న కాటా తీసుకొని కోటేశ్వరమ్మ రమణ తలపై దాడి చేయడంతో తీవ్ర రక్త గాయాలయ్యాయి. అపస్మారక స్థితికి చేరకున్న రమణను 108లో చీరాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. స్థానిక మహిళా పోలీసు వివరాలు సేకరించారు.

27న నిధి ఆప్‌కే నికత్

ఒకే రోజున ఆరు జిల్లాల్లో నిర్వహణ

గుంటూరుఎడ్యుకేషన్: గుంటూరులోని ఉద్యోగుల భవిష్యనిధి (ఈపీఎఫ్) ప్రాంతీయ కార్యాలయ ఆధ్వర్యంలో ఈనెల 27న నిధి ఆప్‌కే నికత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రాంతీయ పీఎఫ్ కమిషనర్ ఇంద్రనీల్ ఘోష్ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గుంటూరు కృష్ణనగర్‌లోని పీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంతోపాటు కృష్ణా, ప్రకాశం, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాలోని దుగ్గిరాల, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో ఈనెల 27న ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు రెండు సెషన్ల వారీగా యజమానులు, ఉద్యోగులు, పెన్షనర్లతోపాటు ఇతర వాటాదారులు, లబ్ధిదారులతో పరస్పరం ముఖాముఖీ చర్చలు జరుగుతాయని తెలిపారు. పీఎఫ్ భాగస్వామ్య యజమానులందరూ కార్యక్రమానికి విధిగా హాజరుకావాలని సూచించారు. ఫిర్యాదులు ఉంటే వాటిని పరిష్కరించేందుకు వీలుగా ఉద్యోగులతోపాటు పింఛనుదారులందరి దృష్టికి తీసుకురావాలని తెలిపారు. నిధి ఆప్‌కే నికత్ కార్యక్రమానికి హాజరుకాగోరు వాటాదారులు, ఇతర శాఖల అధికారులు సూచనలు చేయవచ్చని తెలిపారు.

నిధి ఆప్‌కే నికత్ వేదికలు

గుంటూరు జిల్లా దుగ్గిరాలలోని సీసీఎల్ ప్రొడక్ట్స్ ఇండియా లిమిటెడ్, కృష్ణాజిల్లా ఆగిరిపల్లి మండలం గొల్లగూడెంలోని కుశలవ ఇంటర్నేషనల్ లిమిటెడ్, ప్రకాశం జిల్లా చీమకుర్తి మండలంలోని బీవీ ఎస్సార్ ఇంజినీరింగ్ కళాశాల, ఎన్టీఆర్ జిల్లా మైలవరంలోని లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల, బాపట్లజిల్లా కుంచనపాలెంలోని ఎస్‌ఎస్‌ఎల్ టెక్స్‌టైల్స్, పల్నాడు జిల్లా మాచర్లలోని పటసాల ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ సమావేశ మందిరంలో జరగనున్నాయి.